13-06-2025
శుక్రవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 256 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమానం బోయింగ్ డ్రీమ్‌లైన్ 787 కుప్ప కూలిపోయింది. మధ్యాహ్నం 1:10 గంటలకు అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ తీసుకున్న వెంటనే కూలిపోయింది. టేకాఫ్ తీసుకున్న వెంటనే మేఘానీ ప్రాంతంలో ప్రమాదం జరిగింది.

■ సివిల్ హాస్పిటల్ వరకు గ్రీన్ కారిడార్

✍ జయభేరి, గాంధీనగర్, జూన్ 12 :

సివిల్ హాస్పిటల్ వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేశారు అధికారులు. మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్ సహా ఇతర ఉన్నతాధికారులు సంఘటన స్థలంలో ఉన్నారు. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం AI 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తి చేశారు. వెంటనే అహ్మదాబాద్ బయలుదేరి వెళ్లారు అమిత్ షా.అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం 171 కూలిపోయిందని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. ఈ వినాశకరమైన సంఘటనలో ప్రభావితమైన వారందరి కుటుంబాలతో సంప్రదింపులు జరుగుతున్నట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఈ సమయంలో ప్రాథమిక దృష్టి బాధిత వారందరినీ, వారి కుటుంబాలను ఆదుకోవడం. అత్యవసర ప్రతిస్పందన బృందాలకు సహాయం చేయడానికి, బాధిత వారికి అవసరమైన అన్ని సహాయం, సంరక్షణను అందించడానికి, శక్తి మేరకు ప్రతిదీ చేస్తున్నామని ఎయిర్ ఇండియా తెలిపింద. అత్యవసర కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చి, సమాచారం కోరుకునే కుటుంబాల కోసం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని ఎయిర్ ఇండియా తెలిపింది.సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రతినిధి కీలక ప్రకటన చేశారు. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం AI 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. దీంతో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేశారు. తదుపరి నోటీసు వచ్చే వరకు అన్ని విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయానికి ప్రయాణించే ముందు తాజా అప్‌డేట్స్ కోసం ప్రయాణీకులు తమ తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడుతో మాట్లాడి ప్రమాదం గురించి ఆరా తీశారు. "రక్షణ, సహాయ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు అహ్మదాబాద్ వెళ్తున్నారని ప్రధాన మంత్రికి సమాచారం అందింది. అవసరమైన అన్ని సహాయాలను వెంటనే అందించాలని, పరిస్థితి గురించి క్రమం తప్పకుండా సమాచారం అందించాలని ప్రధానమంత్రి మంత్రిని ఆదేశించారు" అని విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది.అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన ప్రదేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన ప్రయాణికులను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లడానికి గ్రీన్ కారిడార్‌ను రూపొందిస్తున్నారు. గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంతో అహ్మదాబాద్ విమానాశ్రయ రన్‌వే మూసి వేశారు. దీంతో ఢిల్లీ నుంచి అహ్మదాబాద్ వెళ్లాల్సిన 4 ఇండిగో, 5 ఎయిర్ ఇండియా విమానాలు రద్దు అయ్యాయి.

...మిగతాది 2 లో



## గుజరాత్ విమాన ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- జయభేరి, అహ్మదాబద్, జూన్ 12 :

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. 242 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొంత సమయానికే కుప్పకూలిపోయింది. అయితే ఈ ప్రమాదంపై దేశ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్రంగా కలచి వేసింది. ఇది హృదయ విదారకర ఘటన. మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశం మొత్తం

...మిగతాది 2 లో

## ప్రమాదం.. బాధాకరం

■ అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



✍ జయభేరి, విజయవాడ, జూన్ 12:

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు, ఈ ఘటన వల్ల ప్రభావితమైన స్థానిక నివాసితుల గురించి తాను ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన చాలా బాధాకరం" అని చంద్రబాబు వివరించారు.బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

**లోకేష్ సంతాపం**

అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘానీ నగర్ సమీపంలో కుప్పకూలిన ఘటన దేశవ్యాప్తంగా షాక్ కు గురిచేసింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను. 242 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం మేఘానీ నగర్ సమీపంలో కూలిపోవడం అత్యంత విషాదకరం" అని తెలిపారు."బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

## ప్రధాని మోడీ ఆరా..



✍ జయభేరి, అహ్మదాబాద్ :

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో గురువారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయం అధికారికంగా వెల్లడించింది.క్షేత్రస్థాయిలో సహాయక, పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు తాను తక్షణమే అహ్మదాబాద్‌కు బయలుదేరుతున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి, ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను వెంటనే అందించాలని మంత్రికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ప్రమాద విషయం తెలియగానే, అన్ని సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయని, సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. నగరంలోని మేఘాణి ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది.

...మిగతాది 2 లో



## రూ. 1.50 లక్షల ఎండిఎంఎ డ్రగ్స్ పట్టివేత

■ బెంగూళూరు నుంచి దిగుమతి

■ ఉప్పల్‌లో అమ్మకాలు..

■ 21.3 గ్రాముల ఎండిఎంఎ, నిందితుడితోపాటు బైక్ స్వాధీనం..

✍ జయభేరి, ఉప్పల్ :

రియల్ ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగం. సైడ్‌గా డ్రగ్స్, గంజాయి అమ్మకాలు చేపడుతూ ఏసీ రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ బి సీఐ సుబాష్ చందర్ అధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో ఎండిఎంఎ డ్రగ్స్‌తోపాటు బైక్ ఒక వ్యక్తిని పట్టుబడ్డాడు. బండ్లగూడ నుంచి నాగోల్ ప్రాంతానికి డ్రగ్స్ రవాణ అవుతున్నాయనే సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుబాష్, ఎస్సైలు కె. వెంకటేశ్వర్లు, ఏ.అనిల్ కుమార్ ఆరుగురు సిబ్బంది కలిసి అనంద్‌నగర్ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన బైక్‌ను నిలిపి తనిఖీలు చేపట్టగా బ్యాగులో 21.3 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను ఉన్నాయి. డ్రగ్స్‌తోపాటు, ఒక బైక్‌ను సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఉప్పల్‌కు చెందిన కె. వెంకట్ మోతీ కుమార్‌ను అరెస్టు చేసి ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. పట్టుకున్న డ్రగ్స్‌ను బెంగూళూరును ఒక వ్యక్తి తీసుక వచ్చి ఇస్తాడని,

...మిగతాది 2 లో



## విమాన ప్రమాదంపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

■ అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై వైసీపీ

అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ171 విమానం కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు.

▸▸ మొదటిపేజీ తరువాయి

## ఘోర విమాన ప్రమాదం

విమాన ప్రమాదంపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసి షాక్‌కు గురయ్యానని కేంద్ర మంత్రి తెలిపారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాని సోషల్ మీడియా వేదికగా తెలిపారు.కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విమానానికి కెప్టెన్ సుమిత్ సభర్వాల్ నాయకత్వం వహించారు. ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ కూడా ఉన్నారని DGCA తెలిపింది.విమాన కెప్టెన్ సుమిత్ సభర్వాల్ 8200 గంటల LTC అనుభవం ఉంది. కోపైలట్‌కు 1100 గంటల విమానయాన అనుభవం ఉంది. TC ప్రకారం, విమానం అహ్మదాబాద్ నుండి 1339 IST (0809 UTC)కి రన్‌వే 23 నుండి బయలుదేరింది. రన్‌వే 23 నుండి టేకాఫ్ అయిన వెంటనే, విమానం విమానాశ్రయ వెలుపల నేలపై కూలిపోయింది. ప్రమాద స్థలం నుండి భారీ నల్లటి పొగ వెలువడటం కనిపించింది" అని DGCA తెలిపింది.ప్రమాదంపై ఎయిర్ ఇండియా ప్రకటన వెలువడింది. అహ్మదాబాద్‌లండన్ గాట్విక్ వెళ్తున్న AI171 విమానం ప్రమాదానికి గురైందని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం, ఈ సంఘటన గురించి సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా http://airindia.com , సోషల్ మీడియా X హ్యాండిల్ వేదికగా మరిన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపింది.ఈ ప్రమాదానికి సంబంధించి సమాచారం అందుకున్న ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సూరత్ నుండి అహ్మదాబాద్ బయలుదేరి వెళ్లారు. యుద్ధ ప్రాతిపదికన తక్షణ సహాయ చర్యలను ప్రారంభించాలని ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సూచనలు ఇచ్చారు.

గాయపడిన ప్రయాణీకులకు తక్షణ చికిత్స అందించాలని కూడా ఆయన కోరారు. గాంధీనగర్ నుండి 90 మంది సిబ్బందితో కూడిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం 3 బృందాలను విమానం కూలిపోయిన ప్రదేశానికి పంపారు. వడోదర నుండి మొత్తం 3 బృందాలనుఢీకొట్టి కూలిపోయింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ప్రమాదం సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగింది. విమానాశ్రయ సరిహద్దు సమీపంలోనే విమానం కూలిపోయింది. బయటపడిన ప్రాథమిక చిత్రాలలో, విమానం ముక్కలైపోయినట్లు కనిపిస్తుంది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనస్థలానికి చేరుకుని సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు.విమానం ఒక రెక్క విరిగి పడిపోయినట్లు చిత్రంలో కనిపిస్తుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం, మంటలు కొంతవరకు అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు విమానం విమానాశ్రయం నుండి బయలుదేరుతోంది. చుట్టూ గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ ఘోర ప్రమాదాన్ని చూసి ప్రజలు భయపడి అక్కడికి పరుగులు తీశారు. విమానం పూర్తిగా దెబ్బతింది. విమానంలోని చాలా భాగాలు కాలి బూడిదయ్యాయి. విమానం కూలిపోయిన భవనం కూడా దెబ్బతింది.ప్రమాదంపై ఎయిర్ ఇండియా ప్రకటన వెలువడింది. అహ్మదాబాద్‌లండన్ గాట్విక్ వెళ్తున్న AI171 విమానం ప్రమాదానికి గురైందని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం, ఈ సంఘటన గురించి సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా https://www.airindia.com/ , సోషల్ మీడియా X హ్యాండిల్ వేదికగా మరిన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపింది.

**అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేత**

సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రతినిధి కీలక ప్రకటన చేశారు. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం AI 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. దీంతో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేశారు. తదుపరి నోటీసు వచ్చే వరకు అన్ని విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయానికి ప్రయాణించే ముందు తాజా అప్‌డేట్స్ కోసం ప్రయాణీకులు తమ తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించారు.

## ప్రధాని మోడీ ఆరా..

ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో సుమారు 290 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం దాదాపు 300 మంది ప్రయాణికులను తీసుకెళ్లగల సామర్థ్యం కలది. లండన్‌కు సుదూర ప్రయాణం కావడంతో విమానంలో పూర్తిస్థాయిలో ఇంధనం నింపి ఉంది. ఈ కారణంగానే, విమానం కూలిపోయిన వెంటనే భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. దట్టమైన పొగలు, మంటల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ ప్రమాదంలో ప్రాణనష్టానికి సంబంధించి ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు.

## గుజరాత్ విమాన ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

బాధితులకు తోడుగా ఉంటుంది'': రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము'' పేర్కొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం విని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇది మాటలకందని విషాదం. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలను నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా నని ప్రధాని నరేంద్ర మోదీఇప్పటికే పేర్కొన్నారు. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నా'': కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఘటనస్థలికి వెళ్లారు. ప్రధాని మోదీ రామ్మోహన్ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం చేయాలని.. ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్ర మంత్రిని ప్రధాని ఆదేశించారు.

## రూ. 1.50 లక్షల ఎండిఎంఎ డ్రగ్స్ పట్టి వేత

అక్కడ రూ.3 వేలకు గ్రాము చొప్పున కొనుగోలు చేసి ఉప్పల్ ప్రాంతంలో రూ. 5 వేల నుంచి రూ. 6 వేలకు అమ్మకాలు జరుపుతానని నిందితుడు విచారణలో వెల్లడించాడు. పట్టుకున్న డ్రగ్స్ విలువ రూ. 1.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. డ్రగ్స్ పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ బీ టీం సిబ్బందిని ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి,అసిస్టెంట్ కమిషనర్ రంగారెడ్డి ఆర్ కిషన్ ఏఈఎస్ జీవన్ కిరణలు అభినందించారు.

## ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తాం

**జయభేరి, సిద్దిపేట :**

పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామని మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్కూల్స్ బస్సులను తనిఖీ చేసి వాహనాల యొక్క పూర్తి డాక్యుమెంట్ను పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి వాహనాల్లో విద్యార్థులను తరలించకూడదన్నారు. నిరంతరం స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్ట వచ్చాన్నారు. ఒక్క రోజుతోనే కాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు.

# విమర్శలకు కేంద్రబిందువుగా ట్రంప్ పాలనా..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనా విధానాలు మరోసారి విమర్శలకు కేంద్రబిందువుగా మారాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, తనకు వ్యతిరేకమైన వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ట్రంప్‌పై బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఆయన విభేదాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి.




ట్రంప్ వ్యక్తిగత రాగద్వేషాలను పాలనా విధానంగా మలచుకుంటున్నారని, ఇది అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు ఒకప్పుడు ఆహ్లాదకరంగా ఉండేవి. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత, మస్క్ ఆయన ఆర్థిక సలహా మండలిలో చేరారు. అయితే, పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మస్క్ ఆ పదవికి రాజీనామా చేశారు. 2022లో ట్రంప్ రాజకీయ జీవితం నుంచి తప్పుకోవాలని మస్క్ సూచించినప్పటికీ, 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం కోసం 25 కోట్ల డాలర్లు విరాళంగా ఇచ్చి ట్రంప్‌కు మద్దతు పలికారు. అయినప్పటికీ, వ్యాపార, రాజకీయ అవసరాలతో ప్రారంభమైన ఈ బంధం ఇప్పుడు విడిపోయే దశకు చేరింది. ట్రంప్, మస్క్ సంస్థలకు ఇచ్చిన ప్రభుత్వ రాయితీలు, కాంట్రాక్టులను రద్దు చేస్తానని బెదిరించడం ఈ విభేదాలను మరింత తీవ్రతరం చేసిందిమస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్, అమెరికా అంతరిక్ష పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వ్యోమగాములను, ఆహారం, పరికరాలను తరలించేందుకు స్పేస్‌ఎక్స్ యొక్క డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌పై నాసా ఎక్కువగా ఆధారపడుతోంది. గత ఎనిమిదేళ్లలో స్పేస్‌ఎక్స్‌కు 2,000 కోట్ల డాలర్లకు పైగా ప్రభుత్వ కాంట్రాక్టులు లభించాయి. ట్రంప్ ఈ కాంట్రాక్టులను రద్దు చేస్తే, అమెరికా అంతరిక్ష పరిశోధనలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మస్క్ ఒకవైపు ఈ సేవలను ఉపసంహరించే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, తర్వాత వెనక్కి తగ్గారు, దీనివల్ల ఈ వివాదం మరింత జటిలమైంది.ట్రంప్, మస్క్ మధ్య విభేదాలకు మరో కారణం హరిత ఇంధన విధానాలు.

విద్యుత్ వాహనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిధులను కుదించేందుకు ట్రంప్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టెస్లా ద్వారా విద్యుత్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మస్క్, ఈ విధానాలు తన వ్యాపార లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ విషయంలో ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఆయన సన్నిహితులకు సైతం ఆమోదయోగ్యంగా లేవని స్పష్టమవుతోంది.ట్రంప్ ఏకపక్ష విధానాలు, వ్యక్తిగత రాగద్వేషాలను పాలనలో ప్రతిబింబించే తీరు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో అనిశ్చితిని సష్టిస్తూ, దేశ ఆర్థిక, విజ్ఞాన రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అమెరికా రాజకీయ వ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు కేవలం వ్యక్తిగత గొడవలుగా మాత్రమే కాక, అమెరికా పాలనా విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్యగా మారాయి. అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణి, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం అమెరికా రాజకీయ, ఆర్థిక భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపనుందో చూడాల్సి ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించినవారిలో ఎలాన్ మస్క్ ఒకరు. అందుకే రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను డోజ్ కు చీఫ్‌గా నియమించారు.

**ట్రంప్ ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అమెరికా రాజకీయ వ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు కేవలం వ్యక్తిగత గొడవలుగా మాత్రమే కాక, అమెరికా పాలనా విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్యగా మారాయి. అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణి, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.**

కానీ ప్రభుత్వ ఖర్చులపై ఇరువురి మధ్య అభిప్రాయ భేదాల కారణంగా మస్క్ పదవి నుంచి ఇటీవలే వైదొలిగారు. తాను సూచనలు చేస్తుంటే.. మంత్రులు నిర్ణయాలు తీసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు. ఇంతలోనే మస్క్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. జెఫ్రీ ఎపిస్టీన్ సెక్స్ కుంభకోణంలో ట్రంప్ పేరు ఉందని ఆరోపించిన మస్క్.. ఎలాంటి ఆధారాలు చూపలేదు. తరువాత ఆ ట్వీట్లను తొలగించారు. ఈ ఆరోపణల పై ట్రంప్ స్పందిస్తూ. ''ఇది పాత విషయం. ఎపిస్టీన్ లాయర్ కూడా నాకు సంబంధం లేదని ప్రకటించారు' అని అన్నారు. కేవలం తనకు ఎపిస్టీన్‌తో పరిచయం మాత్రమే ఉందని, తాను అతడితో కలిసి ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదని ట్రంప్ కొట్టిపారేశారు.

# మీ నిజాయితీయే.. మీ విలువైన ఆస్తి




- తెలంగాణ అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతుంది
- ఆర్థిక ఆరోగ్య భద్రత సీయేల చేతుల్లోనే ఉంది
- చార్టెడ్ అకౌంట్లకు కేంద్రంగా హైదరాబాద్
- సీయే విద్యార్థుల జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రైజింగ్.. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా(ICAI), హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సీయే విద్యార్థుల జాతీయస్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు.

ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సీయే విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సీయే కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు. భారతదేశ ఆర్థిక, ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ICAI) నిలుస్తుంది అన్నారు. చార్టెడ్ అకౌంట్ టెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని, టెక్నాలజీ ఆటోమేషన్ శరవేగంగా పెరుగుతున్న ఈ యుగంలో మీ నిజాయితీయే మీకు అత్యంత విలువైన ఆస్తి, మీ పని ఎల్లప్పుడూ నిజాయితీ, సమన్యాయం బాధ్యతను ప్రతిబింబించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

**ఐసీఏఐ – ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం**

1949 లో పార్లమెంటు చట్టంతో స్థాపించబడిన ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియన్ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ సంస్థ ఆర్థిక క్రమశిక్షణ, వృత్తిపరమైన విలువలు, ప్రజల నమ్మకానికి ఒక నిలువెత్తు నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా 4.26 లక్షలకు పైగా సభ్యులు, దాదాపు పది లక్షల మంది విద్యార్థులతో మీరు ఒక బలమైన ఆర్థిక శక్తిగా మారారని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఇందులో హైదరాబాద్ బ్రాంచ్ పాత్ర మరింత విశిష్టమైనది 14,500 మందికి పైగా సభ్యులు, 31,000 మందికిపైగా విద్యార్థులతో ఇది ICAI కి విలువైన ఆభరణంగా నిలిచింది మీరు కేవలం అంకెలు, సంఖ్యలు కాదు ఒక శక్తి, ఒక ఆశయం, ఒక ప్రతిభకు ప్రతీక అన్నారు.

చార్టెడ్ అకౌంటెంట్ కావడం అంటే పరీక్షలు పాస్ కావడమే కాదు ఇది నిరంతర అభ్యాసం, అనుభవం, వ్యక్తిత్వ వికాసాన్ని కలగలిపిన ఒక ప్రయాణం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక మంత్రిగా మీ వృత్తి పరమైన ప్రభావాన్ని ప్రతిరోజు చూస్తుంటాను చార్టెడ్ అకౌంట్ లు కేవలం అంకెలు సంఖ్యలు చూసేందుకే పరిమితం కారు మీరు నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూస్తారు ప్రమాణాలను పాటిస్తారు సంక్లిష్టతకు స్పష్టత తీసుకొస్తారని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా సేవలందించే ప్రతిభావంతులైన వృత్తి నిపుణులను ICAI తయారు చేయడం మనందరికీ గర్వకారణం అన్నారు. సీఏ విద్యార్థులు కేవలం ఒక ఉద్యోగం కోసం సిద్ధం కావడం లేదు. మీరంతా భవిష్యత్తులో వ్యాపారాలు, సంస్థలు, ప్రభుత్వాల ఆర్థిక ఆరోగ్యానికి బాధ్యత వహించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఒక చార్టెడ్ అకౌంటెంట్ బాధ్యతలు బ్యాలెన్స్ సీట్లకే పరిమితం కావు మీరు అభివృద్ధికి భాగస్వాములు, ప్రజల నమ్మకానికి రక్షకులు, నీటి నిర్వహణకు మార్గదర్శకులు అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈరోజు భారతదేశం ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న సమయంలో చార్టెడ్ అకౌంట్‌లో పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. బిజినెస్ రిఫార్మ్స్, స్టార్టప్ లకు చేయూత, ప్రజా ఆర్థిక వ్యవస్థల బలోపేతం ఇవన్నీ సీఏ ల పాత్రతోనే ముందుకు సాగుతాయి అన్నారు.

బ్లాక్ చైన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో కూడిన అకౌంటింగ్, డిజిటల్ పన్నుల వంటి అంశాల్లో పరిణామాలు వేగంగా జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో సమకాలీన పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని డిప్యూటీ సీఎం CA విద్యార్థులకు సూచించారు.

మీ ప్రతిభను కేవలం సంపాదనకే కాకుండా సేవకు వినియోగించాలి, సోషల్ ఆడిట్లు చేయండి, చిన్న వ్యాపారాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం ఆశించారు. ఉద్యోగ దాతలుగా మారండి. మీలో చాలామంది భవిష్యత్తులో సొంత సంస్థలు స్థాపిస్తారు. మీరు ఉద్యోగులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మారాలని కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని డిప్యూటీ సీఎం సీఏ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# నిర్దేశించిన గడువులోగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయండి

- రెండు పడకల గదుల ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పన
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండకుంటే రద్దు చేయండి
- ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం



**జయభేరి, పటాన్‌చెరు, జూన్ 12 :**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రౌండింగ్ అయిన యూనిట్లను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొంది.. వాటిని వినియోగించని వారి స్థానంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పైన వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులందరూ నిర్మించుకునేలా నిరంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఏర్పడితే.. వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 45 రోజుల గడువులోగా నిర్మాణం పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండకుండా ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు నోటరీ పేరుతో లబ్ధిదారులు తమ ఇళ్ళను విక్రయించినట్లు విచారణలో తేలితే వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు. స్థానిక కోట కింద మిగిలిన ఇళ్లను సైతం అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న 5500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రత్యేకతను పూర్తి చేయాలని. గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి గౌతమ్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్లో విజ్ఞప్తి చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్లను కేటాయించడం సాధ్యమవుతుందని తెలిపారు. కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్పూర్ , కర్దనూర్, నాగులపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వ్యాపార సముదాయాలోని దుకాణాలను నోటిఫికేషన్ ద్వారా మాత్రమే కేటాయించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులకు మాత్రమే వీటిని అందించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నరసయ్య, పీడి చలపతిరావు, డిఈ రవీందర్, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వెన్ను తడుతున్న తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

- క్రీడాకారుడు అథ్లెట్ రాయుడును అభినందించిన కేశం పేట మాజీ జెడ్పిటిసి

**జయభేరి, కేశంపేట, జూన్ 12:**

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిసే ఉన్నత శిఖరాలను అదిరోయిస్తారు అంటున్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ మారాథోన్ 5కే రన్ పోటీలలో మేకగూడ గ్రామానికి చెందిన పసుపుల రాయుడు పాల్గొన్ని సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడు రాయుడుని అభినందిస్తూ మెడల్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం గొప్ప విషయమని రాయుడును స్పూర్తిగా తీసుకొని ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

## చిన్నతనం నుండే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**జయభేరి, హయత్ నగర్, జూన్ 12:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కుంటూరు రోడ్ లో ఉన్నటువంటి ప్రైమరీ పాఠశాలలో పిల్లలకు ఉచిత పుస్తకాలను మరియు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు గనక పిల్లలకు చిన్నతనం నుంచే మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు వారు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని వారు పాఠశాల సిబ్బందికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వనజ, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా చెంగిచర్లలో దేవాదాయ భూముల పరిశీలన



**జయభేరి, మేడిపల్లి, జూన్ 12 :**

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో 33/8 నుండి 33/10 వరకు ఉన్న దేవాదాయ శాఖ భూములు కబ్జాకు గురైన నేపథ్యంలో, వీటి పరిశీలన కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ గారు, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు,మాజీ కార్పొరేటర్లు, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి, భాస్కర్, వంగూరి పరమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 12 :**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శాస్త్రవేత్తలు హిందూధర్ రెడ్డి, డాక్టర్ ప్రసూన లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం పెద్దతండ, పల్లె పహాడ్, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాను తగినంత వాడుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని, రసీదులను భద్రపరుచుకోవాలని, చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. మహిళలకు పోషకాలు సరియైన ఆహారం ఆవశ్యకతపై మహిళలకు విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీ ఉమా, శాస్త్రవేత్తలు అరుణకుమారి, అరిలాకుమారి, ఏఈఓలు దివ్య, తిరుమల్ రావు, రైతులు పాల్గొన్నారు.



## యువత స్వయం శక్తితో ఎదగాలి

**జయభేరి, దేవరకొండ :**

యువత స్వయం శక్తితో ఎదగాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ ఉప్పల్లో స్నేహ ఫ్రెష్ చికెన్ షాపు ప్రారంభోత్సవం కార్యక్రమంలో హిమావంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యువత ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం యువతను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బాణాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ జిల్లాలో దారుణం

- భార్య కళ్లెదుటే భర్త ఆత్మహత్యాయత్నం
- భయంతో భార్య బలవన్మరణం



**జయభేరి, మేడ్చల్ :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్, అమ్మ సాయి వెంకట్ రెడ్డి నగర్లో బుధవారం అర్ధరాత్రి దారుణం చోటు చేసుకుంది. రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న సంతోష్ దీపికా ల మధ్య చెలరేగిన గొడవ ఒక విషాదకరమైన ముగింపును పలికింది. భర్త తనను తాను బ్లేడ్ తో దాడి చేసుకోవడంతో తీవ్ర భయాందోళనకు గురైన భార్య, భర్త కళ్లెదుటే సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం, అమ్మ సాయి వెంకట్ రెడ్డి నగర్లో నివాసం ఉంటున్న సంతోష్, దీపిక (పేర్లు మార్చబడ్డాయి) దంపతుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. నిన్న అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో, వీరిద్దరి మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.

ఈ గొడవ తారాస్థాయికి చేరడంతో, ఆగ్రహించిన భర్త సంతోష్ అకస్మాత్తుగా ఒక బ్లేడ్ తీసుకొని తనపై తాను దాడి చేసుకోవడం ప్రారంభించాడు. ఈ ఊహించని పరిణామంతో భార్య దీపిక తీవ్ర భయభ్రాంతులకు గురైంది. తన భర్త ఆత్మహత్యాయత్నం చేస్తుండటం చూసి, ఏం చేయాలో పాలుపోక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైంది. ఈ భయం, ఆందోళన తట్టుకోలేక దీపిక వెంటనే గదిలోని సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. భార్య ఉరి వేసుకుంటుండగా చూసిన సంతోష్, తీవ్రంగా గాయపడి ఉన్నప్పటికీ, ఆమెను ఆపలేకపోయాడు. ఘటన అనంతరం, సంతోష్ తనపై తాను చేసుకున్న దాడి కారణంగా తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఇంట్లో నుంచి శబ్దాలు విని ఇరుగుపొరుగు వారు రావడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, మేడిపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సంతోష్ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీపిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# జనంసాక్షి ఎడిటర్ పై కేసు ఎత్తివేయాలి

- అదనపు డీజిపి, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి




**జయభేరి, హైదరాబాద్, జూన్ 12:**

జోగులాంబ గద్వాల జిల్లా, పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. గురువారం నాడు టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజైన జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్ పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలను జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేసారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్.యూ.జె అధ్యక్షుడు శిగా.శంకర్ గౌడ్ లు ఉన్నారు.

## గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై దిగ్భ్రాంతి

- కేతావత్ బీల్యా నాయక్



**జయభేరి, దేవరకొండ :**

గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన కుటుంబాలను ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కొరారు.

## 20 మంది మెడికోలు.. మృతి

**జయభేరి, గాంధీనగర్, జూన్ 12:**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది.

ఈ ఘటనలో చాలా మంది మరణించారు.. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ డ్రీమ్‌లైన్ 787.. వెంటనే జనావాసాలపై కుప్ప కూలిపోయింది. అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.

అయితే.. ఎయిర్ ఇండియా విమానం BJ మెడికల్ కాలేజ్ భవనంపై కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. దీంతో కాలేజ్ భవనంతోపాటు.. మరో ఇతర భవనంలో కూడా మంటలు చెలరేగాయి..

ఈ ఘటనలో 20 మందికి పైగా మెడికోలు చనిపోయినట్టు సమాచారం..

దీనికి సంబంధించి కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది. హాస్పిటల్ హాస్టల్ బిల్డింగ్‌పై విమానం కూలిందని.. రెండు భారీ భవనాల్లో మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. విమానం కూలడంతో భవనాలు నేలమట్టమయ్యాయి.




## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 12 :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అధికారులు రైతు రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి రసీదును అందజేయాలని, రైతు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. మండలంలో ఇప్పటివరకు 15 గ్రామాల్లో 710 దరఖాస్తులు వచ్చినట్లు, ఇబ్రహీంపూర్ లో 23,కోనాపూర్ లో 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ లు జహంగీర్, రఘురామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, సిబ్బంది పాల్గొన్నారు.

## మా కే నామ్ పే ఏక్ పేడ్



**జయభేరి, వర్గల్, జూన్ 12 :**

బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాకే నామ్ పే ఏక్ పేడ్ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ వర్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ పిలుపు లో భాగంగా వర్గల్ మండల్ మజీద్ పల్లీ గ్రామంలో బూత్ అధ్యక్షులు క్యార శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటరు.అనంతరం మజీద్ పల్లీ పంచాయతీ కార్యదర్శి గారికీ ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలైన అర్హులకే కేటాయించాలని బీజేపీ తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డీ, బూత్ అధ్యక్షులు బర్కం నాగరాజు, ఉపాధ్యక్షులు జంగం యాదగిరి, మాజీ ఉపాధ్యక్షులు జాలిగామ శంకర్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బబ్బూరి రవీందర్, సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, బొర్ర సంజీవ, క్రిష్ణ గౌడ్, శ్రీకాంత్ చారి, రాజు గౌడ్, నరేష్ గౌడ్, ఆంజనేయులు, దేవర లోకేష్, శ్రీపతి, కనకయ్య, సుధాకర్, శ్రీపతి శ్రీనివాస్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గమాంబ అమ్మవారి పసుపు కుంకుమ మహోత్సవం



**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామ ఇలవేల్పు శ్రీ దుర్గమాంబ అమ్మవారి పసుపు కుంకుమ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండి భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.వైకాపా నాయుకులు సి ఇ సి సభ్యులు పైల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు ముఖ్య అతిథిలుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పైల పోతునాయుడు(పెద్దింటి), పైల నరసింగరావు(పెద్దింటి) , పెద్ద చెరువు ఆయకట్టు సంగం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు , వార్డ్ మెంబర్ పైల హరీష్ ,మాజీ ఆర్ ఈ సి యస్ చల్ల కనకారావు, లాలం సన్యాసిరావు,లాలం అప్పారావు,వగ్రీ భాస్కర్ రావు,చిరికి కృష్ణారావు,బిజెపి నాయకులు గండి నమో బాబు,వగ్రి హరి , పైల ప్రసాద్ , బండారు రాజు , చుక్క గోపి , పైల రాధాకృష్ణ యూత్ సభ్యులు , ప్రజలు , భక్తులు , అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకి 55 లక్షల నష్ట పరిహారం యాజమాన్యం ప్రకటన

- ఎస్ ఎస్ ఫార్మాస్యూటికల్స్ విష వాయువులు లీకై ప్రమాదంలో ఇద్దరు మృతి ఒకరికి గాయాలు
- ప్రమాదం ఘటన పై సమగ్ర విచారణ చేపట్టాలని గనిశెట్టి డిమాండ్




**జయభేరి, పరవాడ:**

పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ప్రమాదం SS ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో గురువారం గ్యాస్ లీకై ఇద్దరు మృతి చెందారు అలాగే ఒకరి పరిస్థితి విషమం ఉంది ప్రమాద ఏరియాలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు గ్యాస్ లీక్ అయ్యి అపస్మారక స్థితిలోకి వెళ్లారు.కర్మాగారంలో జరిగిన ఇటీపీ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ కంపెని దగ్గర డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇలాంటి ప్రమాదం జరిగిందని భద్రతా ప్రమాణాలు వైఫల్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని గని శెట్టి అన్నారు. ఈ ప్రమాదంలో మృతు చెందిన పరిమి చంద్రశేఖర్ గారు (సేఫ్టీ మేనేజర్ - తెలంగాణ),సరగడం కుమార్ గారు (సేఫ్టీ ఆఫీసర్ - మునగపాక, అనకాపల్లి) కుటుంబాలకి కంపెనీ యాజమాన్యం 55 లక్షలు నష్ట పరిహారం ప్రకటించింది. బైడు బైసల్ అను వ్యక్తి చికిత్పొందుతున్నాడు చనిపోయిన ఇద్దరు మృత దేహాలను కె జి ఎచ్ మార్చురీకి తరలించీ పోస్టుమార్టం అయ్యిన తరువాత మృతులు కుటుంబాల అందజేశారు.

# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

- రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి, నకిలీ విత్తనాలు అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలి
- సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, జూన్ 12 :**



రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, కల్తీ విత్తనాల అమ్ముతున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మండల కమిటీ సమావేశం బండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ అవసరమైన అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, యూరియా కొరత నివారించాలని అన్నారు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్యాకేజీలు పూర్తిస్థాయిలో ఇవ్వాలని, ప్లాట్ల, ఇండ్ల లో రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలని అన్నారు మల్లన్న సాగర్ గ్రామాలు వచ్చి ఆరు సంవత్సరాల దాటిన సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమని అన్నారు. బకాయి పడిన గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కోడులు రద్దు చేయాలని కార్మిక వర్గం జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, సిపిఎం పార్టీగా పూర్తిస్థాయి మద్దతు ఇస్తున్నట్లు తెలపడం జరిగింది. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడతామని ప్రజలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఐలయ్య రాజు స్వామి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూముల జోలికోస్తే కఠిన చర్యలు

- బోడుప్పల్ లో కబ్జాకు గురైన దేవాదాయ భూముల పరిశీలన
- రాష్ట మంత్రి కొండ సురేఖ

**జయభేరి, మేడిపల్లి, జూన్ 12:**



రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన మచు భూమిని కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల లో దేవాదాయశాఖ భూమి అన్యక్రాంతం అవుతున్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.35 ఎకరాలు,33/9 లో 13 ఎకరాలు, 33/10లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్ ఇతరులు రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందెవరైన సరే వదిలే ప్రసక్తే లేదని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పేడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిబ వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర అర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 15న ఏపీకి టాలీవుడ్ పెద్దలు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 12 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు మధ్య ఏర్పడిన చిన్నపాటి గ్యాప్ సెట్ చేసేందుకు టాలీవుడ్ పెద్దలు రెడీ అయ్యారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసేందుకు అపాయింట్మెంట్ కోరారు. ఈ ఆదివారం అమరావతి వెళ్లి సీఎంను కలిసి చిత్రసీమ సమస్యలతో పాటు ఏపీ ప్రభుత్వం నుంచి తాము ఆశిస్తున్న సహాయ సహకారాలు గురించి వివరించాలని భావిస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబును టాలీవుడ్ పెద్దలు కలవనున్నారు. సుమారు 45 మంది వరకు వెళ్లే అవకాశం ఉందని తెలిసింది. అమరావతిలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు సీఎంతో టాలీవుడ్ పెద్దల సమావేశం ఖరారు అయింది.ఫిల్మ్ ఇండస్ట్రీ సమస్యల గురించి చర్చించేందుకు ప్రభుత్వ అధికారులు లేదా ముఖ్యమంత్రులు కలిసే సమయంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి లిస్టు ఎంపిక చేయడం ఆనవాయితీ. కానీ ఈసారి మాత్రం ఛాంబర్ ఎంపిక చేసిన లిస్ట్ కాకుండా... గాడ్ ఆఫ్ మాసెస్, నట సింహం నందమూరి బాలకృష్ణను, అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను సంప్రదించి లిస్ట్ ఎంపిక చేసినట్లు టాలీవుడ్ ఇండస్ట్రీలోని ఇన్ సైడ్ ఇన్ఫర్మేషన్.

**టాలీవుడ్ సమస్యల మీద చర్చ!**

'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడటానికి ముందు థియేటర్స్ బంద్ చేయాలని కొంత మంది ఎగ్జిబిటర్లు తెర వెనుక పావులు కదిపారని ప్రచారం జరిగింది. దానిపై విచారణ చేయాలని ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించిన విషయం తెలిసిందే. వాట్సాప్ గ్రూపులో వీరమల్లుకు వ్యతిరేకంగా కొందరు చేసిన డిస్కషన్ పవన్ వరకు చేరిందని 'బన్నీ' వాసు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దాంతో పవన్ కొంచెం ఘాటుగా స్పందించారు. తనకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ స్వీకరిస్తున్నానని, ఏపీ డిప్యూటీ సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన లేఖలో పేర్కొన్నారు. ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు టాలీవుడ్ ప్రముఖుల్లో కదలిక వచ్చింది. పవన్ సూచించిన మార్పులతోపాటు టాలీవుడ్ సమస్యల మీద ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తుంది.పవన్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వీరమల్లు విడుదల మీద 'ఆ నలుగురు' కుట్ర చేశారని బలంగా ప్రచారం జరిగింది. ఆ నలుగురిలో నేను లేనని అల్లు అరవింద్ తెలిపారు. ఆ వెంటనే 'దిల్' రాజు కూడా సమావేశం ఏర్పాటు చేసి తాను కూడా ఆ నలుగురులో లేనని స్పష్టం చేశారు. జూన్ 20వ తేదీన తాను నిర్మించిన 'కుబేర' విడుదలకు సిద్ధం అవుతుండగా థియేటర్లు బంద్ చేయడానికి తాను ఎందుకు ప్రోత్సహిస్తానని సునీల్ నారంగ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు సురేష్ బాబు ఎటువంటి విలేకరుల సమావేశం నిర్వహించలేదు.

# బాల బాలికల పాఠశాలలో ఉచితంగా బుక్స్, యూనిఫామ్

**జయభేరి, ఘట్కేసర్, జూన్ 12:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఘట్కేసర్ మున్సిపల్ పట్టణంలో బాల బాలికల పాఠశాలలో ఉచితంగా బుక్స్, యూనిఫామ్మి బాల బాలికల పాఠశాలలో ఉచితంగా బుక్స్, యూనిఫామ్ అందిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ప్రధాన ఉపాధ్యాయులు పాపి రెడ్డి, విజయ. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముందుగా విద్యార్థులకి పెద్దపిట వేసింది అని వేసవి ప్రారంభం అయినా మొదటి రోజే విద్యార్థులకు యూనిఫామ్ అదేవిధంగా పాఠ్య పుస్తకలు, వంట గదికి కావాల్సిన వంట సామాగ్రి సైతం ప్రవేశపెట్టింది అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్‌లు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉత్తమ మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంస్థల్లో చదివిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రవాణా ఛార్జీలు, IIIT బాసరలో ప్రవేశం మరియు ఉన్నత విద్య స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు తరగతి గదులు, పాఠశాల పరిసరాల శుభ్రతను, పాఠశాలకు నీటి సరఫరాను కూడా నిర్ధారించుకోవాలి. జూన్ నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు, కుట్టిన యూనిఫామ్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని వారికి సూచించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నాశ్రీన్ సుల్తానా, కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, SC సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, మొయినార్టీ సెల్ అధ్యక్షులు ఫరూక్, నాయకులు సిరాజ్, నర్సింగ్ రావు, కాయుమ్, రఫిక్, సల్మాన్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలి

- గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, జూన్ 12 :**



పొద్దు తిరుగుడుగింజలను పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రెండు నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం దురదృష్టకరమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతు తన పంటను అమ్మి రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు డబ్బులు జమ కాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో తమ పంటను విక్రయించడం ద్వారా మద్దతు ధరను పొందవచ్చు అనుకున్న రైతులు ఇలా సకాలంలో డబ్బులు పడకపోవడం వల్ల తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నారన్నారు. జిల్లాలో అత్యధిక మంది రైతులు ప్రొద్దు తిరుగుడు పంటను సాగు చేశారని పంటను కొనే సమయంలో అనేక కొర్రీలు పెట్టినప్పటికి, వాటన్నిటినీ అధిగమించి ప్రభుత్వ కేంద్రాల్లో అమ్మిన రైతులకు తమ పంట ప్రతిఫలాన్ని జమ చేయకపోవడం ప్రభుత్వ చేతగానితనమేనని అన్నారు. బడాబడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఖజానాను ఖాళీ చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ఎందుకు రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. జిల్లాలో దాదాపు 17 కోట్ల రూపాయలు సన్ఫ్లవర్ పండించిన రైతులకు బకాయిలు రావాల్సి ఉందని వెంటనే రైతుల డబ్బులను వారి అకౌంట్లో జమ చేయాలని లేని పక్షంలో రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, పాల రమేష్, అహ్మద్, నిజాముద్దిన్, బ్యాగరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై ఆర్టీయే తనిఖీలు




**జయభేరి, రంగారెడ్డి :**

స్కూల్ బస్సుల పై రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కొరడా ఝుళిపించారు. స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. గురువారం నుండి పాఠశాలలు ప్రారంభం కావడం తో విద్యార్థులను తరలించే స్కూల్ బస్సు పై ఫోకస్ చేసారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బస్సు ఆర్సీ, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నేస్, బీమాలను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా హ్యాండ్ బ్రేక్స్, అగ్నిమాపక యంత్రాలు, మెడికల్ కిట్లను తనిఖీ చేస్తున్నారు. 60 ఎళ్ళు పై బడిన డ్రైవర్ లపై సీరియస్ గా వ్యవరిస్తున్నారు. రాజేంద్రనగర్, అరమఘర్, అప్పా జంక్షన్, శంషాబాద్, షాద్నగర్ చేవెళ్ల, మియాపూర్ లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# రేవంతే తెలంగాణ రాష్ట్రానికి శత్రువు

■ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు ఆయన తీరు ఉందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ కోసం రెండు రోజులు ఢిల్లీ లో పడిగాపులు కాసి అపాయింట్మెంట్ దొరకని ప్రస్టేషన్ లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్ కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్ సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీ లు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరిలో ఈటల రాజేందర్ ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డి ని నిలబెట్టారు. కిషన్ రెడ్డి ని గెలిపించడానికి బిఆరేస్ లో ఉన్నదానం ని సికింద్రాబాద్ లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డి కి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్ కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ పై పోటీకి నిలిపారని అన్నారు. ఇలా నిజామాబాద్ లో అరవింద్ పై,మెదక్ లో రఘునందన్ పై ,ఆదిలాబాద్ లో నగేష్ లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బలహీన అభ్యర్థులను నిలబెట్టాడు. 8 బీజేపీ ఎంపీ లలో 7 మందిని రేవంత్ రెడ్డి ఏ గెలిపించారు. బీజేపీ ని పెంచటానికి బీజేపీ ఎంపీ లు గెలిచిన చోట నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలో రేవంత్ రెడ్డి మంత్రి పదవులు ఇవ్వడం లేదు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డి పై ఈగ వాలనివ్వడం లేదు. స్వయంగా ప్రధాని మంత్రి మోడీ గారు ఎలక్షన్ ప్రచారం లో తెలంగాణ లో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఓటు కు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీ కి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకదు కానీ ప్రధాని ని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది. బండి సంజయ్ ఒపెన్గానే రేవంత్ రెడ్డి ని పదవి కాపాడు కోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా ? నేను బీజేపీ స్కూల్ లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీ లో అన్నారు. హైదరాబాద్ లో అన్నది మోడీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడినడు. బీజేపీ లోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ ని నమ్మకండి..కాంగ్రెస్ ని ఖతం చేసి బీజేపీ లోకి పోతారు. కేసీఆర్ తెలంగాణ కు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సంధర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన నువ్వు తెలంగాణ కు శత్రువు. ఆంధ్ర ప్రదేశ్ కి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంను 4 వ ప్లేస్ కు, జీడీపీలో 4 వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13 వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువని అన్నారు.



## బండారు దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, జూన్ 12 :

గవర్నర్ బండారు దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి. గతంలో నాలుగు సార్లు సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులుగా రెండు సార్లు కేంద్ర మంత్రిగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుతం హర్యానా గవర్నర్ గా పని చేస్తున్న బండారు దత్తాత్రేయతో ఉన్న అనుబంధాన్ని శ్రీవర్ధన్ రెడ్డి ఆయనతో పంచుకున్నారు. గురువారం దత్తాత్రేయకు ఫోన్ లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...దత్తన్న తెలంగాణాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తున్న సందర్బంలో మొదటి సారి ఎమ్మెల్సీ గా పోటీ చేశానని ఆయన రాజకీయ అనుబంధాన్ని ఎన్నడూ కూడా మరువలేనని అన్నారు. రాజకీయాలలో అజాత శత్రువుగా,పార్టీ సిద్ధాంతం కోసం పని చేసే వ్యక్తి దత్తన్న అని పార్టీలో క్రమ శిక్షణ నిబద్దతతో పని చేసారని, దత్తన్న నేటి యువతకు ఆదర్శమని అన్నారు.దసరా తర్వాత దత్తన్న ప్రోత్సహించే సాంప్రదాయ వార్షిక కార్యక్రమం అలై బలాయ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికను పంచుకుని శుభాకాంక్షలు ఆనందాలను పంచుకుంటారని అన్నారు. అదేవిదంగా ఇటీవల విడుదల చేసిన దత్తన్న నా ఆత్మ కథ పుస్తకంలో ముఖ్యమైన అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT కి ఘన సన్మానం



జయభేరి, దేవరకొండ :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT నీ SBI ఆఫీసర్ అసోసియేషన్ నల్గొండ AO DGS శ్రామిక్, అవార్డ్స్ స్టాఫ్ అసోసియేషన్ DGS సుమన్, SCST వెల్ఫేర్ అసోసియేషన్ DGS శ్రవణ్, రవి సాయి కలసి షాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియపరిచినారు.

## అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులని అడ్మిషన్లు తీసుకోవడం చట్టారీత్యా నేరం




జయభేరి, కొండమల్లేపల్లి :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కొండమల్లేపల్లి లో ఎస్ పి ఆర్ పాఠశాల పేరుతో ప్రభుత్వ గుర్తింపు లేనప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. పాఠశాలలో అడ్మిషన్స్ తీసుకుంటున్నారు అనే విషయం తెలుసుకొని ఏబీవీపీ బృందం ఆ పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగా ఎస్ పి ఆర్ పాఠశాలకు అనుమతి లేదని ఒప్పుకున్నారు. కాబట్టి అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులని అడ్మిషన్లు తీసుకోవడం చట్టారీత్యా నేరం కాబట్టి ఉన్నత అధికారులు స్పందించి ఎస్పీఆర్ పాఠశాల పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నది ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, లింగాల రాకేష్, కార్తీక్, పండు, చందు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం



జయభేరి, దేవరకొండ :

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులను నమ్మించి, సుమారు ₹ 17 లక్షల రూపాయలు వసూలు చేసి మోసగించిన నిందితుడిని దేవరకొండ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి ₹ 8 లక్షల నగదుతో పాటు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దేవరకొండ టౌన్‌లోని బి ఎన్ ఆర్ కాలనీకి చెందిన ముడావత్ స్వాతి, ముడావత్ రమేష్, షేక్ సైదా బేగం, షేక్ తబ్రెజ్ లు మార్చి 1, 2025న దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2022 సంవత్సరంలో ఒక వ్యక్తి తమకు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి, వారి వద్ద నుంచి వరుసగా ₹ 5 లక్షలు మరియు ₹ 12 లక్షలు తీసుకుని మోసం చేశాడని, ఆ డబ్బులతో పారిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 66/2025 యూ/ఎస్ 420 కింద చీటింగ్ కేసు నమోదు చేయబడింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా దేవరకొండ ఏఎస్పీ శ్రీమతి పి. మౌనిక, ఐపిఎస్ ఆధ్వర్యంలో పరిశోధనాధికారి ఇన్‌స్పెక్టర్ M. నర్సిములు, వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు.



## అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

■ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి

జయభేరి, దేవరకొండ :

గుజరాత్ లోని అహ్మదాబాద్ దగ్గర చాలా దారుణమైన ఎయిర్ క్రాష్ భారతదేశంలోనే ఇది చాలా పెద్ద ఎయిర్ క్రాష్ దాంతో విమానం కూలి 242 మృతి చెందడం జరిగింది, మృతుల్లో 169 మంది భారతీయులు 53 బ్రిటిషర్లు ఏడుగురు పోర్చుగీస్ ఒకరు కెనడియన్ 11 మంది చిన్నారులు ఇద్దరు పసిపిల్లలు కూడా చనిపోవడం చాలా బాధాకర విషయం వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

■ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులోని అయ్యప్ప నగర్ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతో ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, మాజీ కౌన్సిలర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించాలి

■ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

■ డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

జయభేరి, గజ్వేల్, జూన్ 12 :



ప్రభుత్వ బడుల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం వర్గల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ సునీతతో కలిసి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ తదితర అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులే చక్కటి ప్రతిభ చాటుతూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటుండగా, క్రమ శిక్షణ, విలువలతో కూడిన విద్యనందిస్తూ గురువులు వారిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ అవసరమైన నిధులు కేటాయిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సర్కార్ చర్యలు తీసుకుంటూ ఖాళీ పోస్టుల భర్తీపై చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్పొరేట్ మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని, అయితే ప్రభుత్వ బడుల్లో సైతం ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 17వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

■ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్

జయభేరి, షాద్ నగర్, జూన్ 12 :



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా బోధన ఉంటుందని ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన వసతులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని గురువారం పాఠశాల ప్రారంభం సందర్భంగా నాగులపల్లి గ్రామంలోనీ పాఠశాల ఉపాధ్యాయులు అవగాహన సదస్సు ద్వారా చిన్నారులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల అందించే మెరుగైన వసతులను వివరించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్య కోసం అన్ని విధాలుగా మెరుగైన వసతులను అందిస్తుందని నిరుపేదలకు ఈ అద్భుత అవకాశాన్ని కచ్చితంగా వినియోగించుకో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు.

అనంతరం విద్యార్థులకు యూనిఫామ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల దాహార్తి తీర్చడానికి అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎన్. అరుంధతి వెంకట్ రెడ్డి మినరల్ వాటర్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

అదేవిధంగా గ్రామ నాయకులు పాండు గౌడ్ 5000, భౌరయ్య 5000, వానరాసి స్వామి 5000, మల్లేష్ 3000 విరాళాలు, కిరణ్ గౌడ్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. పాఠశాలకు సహాయ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపార. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, మహిళా సంఘం వారు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




ద్వితీయ వర్ధంతి

ప్రేమానురాగాలకు మారుపేరుగా, అందరితో ఆప్యాయంగా,
ఆత్మీయంగా ఉన్న మీరు, దైవ సన్నిధికి చేరి రెండేళ్ళు గడిచినా
మీ జ్ఞాపకాలు మా హృదయాల్లో మెదులుతునే ఉంటాయి...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : డా॥ కర్నాటి లింగయ్య
కొడుకులు : శివప్రసాద్ - మహేష్‌కుమార్
కోడళ్ళు : రజిత, క్రాంతి
కూతురు : గుబ్బా నాగమణి - నారాయణ
మనుమరాళ్లు : సౌమ్య లోకేష్, సమన్వి
మనుమలు : శివసాకేత్, శ్రీకేతన్, రాము, శశాంక్
ఆడపడుచులు : డి. లక్ష్మమ్మ, టి. జయమ్మ, ఎస్.ధనమ్మ, ఎన్. మంగమ్మ
చెల్లెళ్లు : జి. మంగమ్మ, జి. అంజమ్మ
తమ్ముడు : జి. అంజయ్య

శ్రీమతి కర్నాటి అంజమ్మ
శ్రీ విశ్వావసు నామ సం॥ జ్యేష్ఠ బహుళ విదియ
శుక్రవారం తేది : 13-06-2025

మీర్‌పేట్, హైదరాబాదు. ఫోన్ : 8332947239



# పెద్ద స్కెచ్చే వేసిన అల్లు అర్జున్..

పుష్ప 2 తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో హ్యాట్రిక్ చిత్రం రాబోతుందని చాలా మంది అనుకున్నారు. కాని అట్లీతో భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు బన్నీ. ఈ మూవీ హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతుంది. ఇక ఈ సినిమా తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేయనున్నాడు అనే దానిపై ఇప్పటి నుండే చర్చ నడుస్తుంది. అట్లీతో సినిమా తర్వాత అయినా త్రివిక్రమ్‌తో బన్నీ సినిమా చేస్తాడేమో అన్న ఊహాగానాలకు బ్రేక్ వేసేలా, గీతా ఆర్ట్స్ నుంచి వచ్చే నెక్స్ట్ బిగ్ అనౌన్స్‌మెంట్ పై బన్నీ వాస్ క్లారిటీ ఇచ్చాడు.

రీసెంట్‌గా బన్నీ వాసు త్రివిక్రమ్ సినిమా కాదు, ఊహించని కాంబినేషన్ అంటూ ట్వీట్ చేసాడు. దాంతో అభిమానుల్లో బన్నీ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ఉత్సుకత పెరిగిపోయింది. ఎవరా అని ఆరా తీస్తే మలయాళ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ పేరు వినిపిస్తుంది. ఆయనతోనే బన్నీ నెక్స్ట్ అంటున్నారు. బాసిల్ జోసెఫ్ పేరు వినగానే సినీ ప్రియులకు గుర్తొచ్చేది 'మిన్నల్ మురళీ'. 2021లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఈ చిత్రం బాసిల్‌కు విపరీతమైన పేరు తెచ్చిపెట్టింది. అదే సమయంలో 'జయ జయ జయ జయహే' లాంటి సెటైరికల్ కామెడీ హిట్‌తో కూడా తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. ఇప్పుడు బాసిల్ – బన్నీ కాంబో ఫిక్స్ అయినట్లు వార్తలు వస్తుండటంతో, ఇది మలయాళతెలుగు సినీ ప్రపంచానికి వారధిగా మారే ప్రాజెక్ట్ అవుతుందా? అనే చర్చ మొదలైంది. అల్లు అర్జున్‌కి కేరళలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు లేదు. అక్కడ ఆయనకు 'మల్లు అర్జున్' అన్న బిరుదే ఉంది. ఇలాంటి బన్నీ.. మలయాళ ఇండస్ట్రీ క్రియేటివ్ డైరెక్టర్‌తో సినిమా చేయనున్నాడంటే, కేరళ ఆడియన్స్‌కి పండగే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ వర్క్ దశలో ఉందట. వచ్చే నాలుగు నెలల్లో గీతా ఆర్ట్స్ నుంచి ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ కాంబినేషన్ నిజంగా లాక్ అయిందా, లేదా ఇంకో సర్ప్రైజ్ ఉన్నదా అన్నదే ఆసక్తికర అంశం.

# విప్లవాన్ని రగిలించే యోధుడు



హీరో గోపీచంద్ తన తాజా చిత్రంలో చారిత్రక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. 7వ శతాబ్దం నేపథ్యంలో రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీనివాసా చిట్టూరి నిర్మాత. 'గోపీచంద్33' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్నది. గురువారం గోపీచంద్ పుట్టినరోజుని పురస్కరించుకొని స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.

మంచుతో కప్పబడిన పర్వతశ్రేణుల నడుమ మొదలైన టీజర్ ఆసక్తికరంగా సాగింది. పొడవాటి జుట్టు, శరీరమంతా గాయాలు, నుదుటిన వీరతిలకం ధరించి యోధుడి పాత్రలో ఆయన కనిపించిన తీరు సర్‌ప్రైజింగ్‌గా ఉంది. 7వ శతాబ్దం నేపథ్యంలో ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని చారిత్రక ఘటనను ఆవిష్కరిస్తూ, చరిత్ర మరిచిపోయిన ఓ అధ్యాయానికి జీవం పోసే చిత్రమిదని మేకర్స్ తెలిపారు. 'అతనో యోధుడు. విప్లవాన్ని రగిలించడానికి సిద్ధంగా ఉన్నాడు' అంటూ చిత్రబృందం ఈ వీడియోను పంచుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్, రచనదర్శకత్వం: సంకల్ప్ రెడ్డి.



# అందానికే అసూయ..

జెనీలియా గురించి తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. తెలుగుతోపాటు తమిళం, హిందీ భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ.. ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోల సరసన అనేక చిత్రాల్లో కనిపించింది. ఆగస్టు 5, 1987న జన్మించిన జెనీలియా తుజే మేరీ కసమ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించారు. మొదటి సినిమా సమయంలో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. కొన్నాళ్ల పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరు పెళ్లితో ఒక్కటయ్యారు. బాయ్స్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన జెనీలియా.. ఆ తర్వాత బొమ్మరిల్లు, సాంబ, ఆరెంజ్, నా అల్లుడు వంటి చిత్రాల్లో నటించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తన ప్రియుడు రితేష్ దేశ్ ముఖ్ ను 2012లో ఇరు కుటుంబాల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. జెనీలియా భర్త రితేశ్ దేశ్ ముఖ్ రాజకీయ కుటుంబానికి చెందినవారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విలాస్ రావ్ తనయుడు. మొదట్లో వీరి ప్రేమకు రితేశ్ తండ్రి అంగీకరించలేదు. కానీ తర్వాత వీరి పెళ్లిని ఒప్పుకున్నారు. జెనీలియా, రితేశ్ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు. చాలా సంవత్సరాలు సినీరంగానికి దూరంగా ఉన్న జెనీలియా... ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాల్ల నటిస్తుంది. తాజాగా ఆమె ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్ కట్టిపడేస్తున్నాయి. అందంలో అప్సరసలా కనిపిస్తుంది.



# ఒక్కొక్కటి తొలగిస్తున్న సమంత..

నథింగ్ టూ హైడ్ అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో సమంత పోస్ట్ చేసిన ఓ వీడియో వైరల్ అవుతుందిప్పుడు. అందులో అంత ప్రత్యేకత ఏముంది అనుకోవచ్చు.. చాలా ప్రత్యేకమైన వీడియోనే అది. ఎందుకంటే ఇన్నాళ్లూ సమంత ఒంటిపై టాటూగా ఉన్న నాగ చైతన్య జ్ఞాపకం ఒకటి పూర్తిగా తొలిగిపోయింది. స్యామ్ మెడ కింద ఉండే YMC టాటూ ఇకపై కనిపించదు.తన తొలి సినిమా ఏ మాయ చేసావే.. అలాగే చైతూకు గుర్తుగా YMC అనే టాటూ వేయించుకున్నారు స్యామ్. విడాకులు తీసుకున్నాక కూడా అదలాగే కంటిన్యూ అయింది. కానీ తాజాగా పోస్ట్ చేసిన వీడియోలో మెడ కింద YMC టాటూ మాయమైంది. అంటే చైతూ గుర్తులేవీ తన దగ్గర ఉండకూడదని ఫిక్సైపోయింది ఈ బ్యూటీ. ఆ మధ్య ఎంగేజ్మెంట్ రింగ్‌ను లాకెట్‌గా మార్చేసింది సమంత. విడాకుల తర్వాత మెల్లమెల్లగా గత జ్ఞాపకాల నుంచి బయట పడుతున్నారు సమంత. ఈ క్రమంలోనే తన పెళ్ళి గౌన్‌ను రీమోడల్ చేయించి నల్లటి కాక్‌టెయిల్ డ్రెస్‌గా మార్చేసారు ఈ భామ. అలాగే చైతూ టాటూకు లింక్‌డ్‌గా ఉన్న టాటూను తీసేసారు.. రింగ్‌ను లాకెట్ చేసారు.. తాజాగా YMC టాటూ కూడా పోయింది. రోజురోజుకీ సమంతలో వస్తున్న మార్పుకు ఇవన్నీ నిదర్శనంగా కనిపిస్తున్నాయి.

# తొలిసారి బేబి బంప్‌తో కనిపించిన లావణ్యా త్రిపాఠి..



మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహారయాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు.

అయితే ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.


Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com